ప్రజాశక్తి

మంగళవారం 22 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

రజక వృత్తిదారుల మహాసభలో ఎన్నికైన నూతన కార్యవర్గం

వార్త మెయిన్‌లో

రజకులకు అట్రాసిటీ చట్టం చేయాలి

- ఎపి ఎపి రజక వత్తిదారుల సంఘం7వ రాష్ట్ర మహాసభ తీర్మానం
- రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గురుశేఖర్, భాస్కరయ్య ఎన్నిక

రామవరప్పాడులో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - విజయవాడ : రూరల్ మండలం రామవరప్పాడు ఏరియాలో పోలీసులు అర్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసిపి కె.జి.వి.సరిత ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డిసిపి సరితతోపాటు సెంట్రల్ ఎసిపి కె.దామోధర రావు తమ సిబ్బందితో కలిసి ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్లోని సెంట్రల్ డివిజన్, పటమట పోలీసు స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.

టిడిపి కూటమి పాలనలోనూ
వేగంగా పాఠశాలల విలీనం

- దళితవాడలో పాఠశాలను కొనసాగించాలని వినతి
- కాల్వలకు మరమ్మతులు చేయాలి
- కేన్సర్ బాధితులకు పింఛన్ ఇవ్వాలి
- 'సమస్యల పరిష్కార వేదిక'లో వినతులు

మచిలీపట్నం, విజయవాడల్లో వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్లు బాలాజీ, లక్ష్మీశ తదితరులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ : టిడిపి కూటమి పాలనలోనూ ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియను కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రాబోయే విద్యా సంవత్సరంలో గ్రామాలు, పల్లెల్లోని పలు పాఠశాలలు కనుమరుగవుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే తమ కాలనీలోని పాఠశాలను కొనసాగించాలని కోరుతూ కృష్ణాజిల్లా నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం పంచాయతీ బ్రహ్మానందపురం (దళితవాడ) కాలనీ వాసులు సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో జిల్లా అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళితవాడకు చెందిన బండెల వైజయంతి, దిరిశం నందిని, కుంపటి నాగరాజు పాఠశాల సమస్యను అధికారులకు వివరించారు. దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో 39 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 45 మంది పిల్లలతో రెండు కిలోమీటర్ల దూరంలోని గ్రామంలోని పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని చెబుతూ తమ కాలనీలోని పాఠశాలను విలీనం చేయడానికి అధికారులు నివేదికలు సిద్ధం చేశారని చెప్పారు. గ్రామంలోని పాఠశాలలో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలకు వెళ్లే రోడ్డుపై నిరంతరం ఓఎన్‌జిసి రవాణా వాహనాలు తిరుగుతాయని, ప్రమాదకరమైన ఈ రోడ్డుపైన పిల్లలు ఎలా పాఠశాలకు వెళ్లగలరని అధికారులను ప్రశ్నించారు. ఈ పాఠశాల విలీన ప్రక్రియను నిలిపివేయాలని కోరారు.

కాల్వలకు మరమ్మతులు చేయాలి : రైతులు

తోట్లవల్లూరు మండలం కొమ్మమూరు, కనకవల్లి ఛానల్స్, వాటిపైనున్న డ్రాప్‌లకు మరమ్మతులు చేయక పోవడంతో గత ఏడాది మూడు వందల ఎకరాలు ముంపునకు గురయ్యాయని కొమ్మమూరు గ్రామానికి చెందిన కె.సాయిబాబు, ఎం. తారాచంద్‌తోపాటు పలువురు రైతులు అధికారులకు విన్నవించారు. ఈ వేసవిలో రెండు కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.

కేన్సర్ బాధితులకు పింఛన్లు ఇవ్వాలి

కేన్సర్ వ్యాధి చికిత్స, మందులకు చాలా ఖర్చవుతోందని, ఈ వ్యాధి కారణంగా వ్యవసాయ పనులకు వెళ్లలేకపోవడతో ఎటువంటి ఆదాయం లేక జీవనం భారంగా మారిందని గన్నవరం మండలం బల్లిపర్రుకు చెందిన కేన్సర్ వ్యాధి పీడితులు వాపోయారు. గ్రామంలోని ఆరుగురు వ్యాధి పీడితులకు పింఛను మంజూరు చేయాలని మందపాటి భోగేశ్వరి, గోళ్లనవరత్నం, పుట్టా వెంకటేశ్వరమ్మ తదితరులు అధికారులకు వినతిపత్రాలు అందించారు.

జాబ్ కార్డు తొలగింపు

రోజువారీ పనికావాలని అడిగినందుకు ఉపాధి హామీ పని జాబ్ కార్డు తొలగించారని ఉంగుటూరు మండలం పొనుకుమాడుకు చెందిన ఎం.లక్ష్మణరావు తెలిపారు. కేవలం రాజకీయ కారణాలతో జాబ్ కార్డు తొలగించడంతో నాలుగు వారాలుగా పనిలేక కుటుంబ పోషణకు అవస్థలు పడుతున్నామని వాపోయారు.

అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం : కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించబోమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్లో సోమవారం 162 అర్జీలు స్వీకరించారు. డీఆర్‌వో ఎం.లక్ష్మీనర సింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచార రావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

జంక్షన్ల అభివృద్ధికి చర్యలు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : నగర పరిధిలోగల అన్ని జంక్షన్‌లలో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఆమర సోమవారం రామవరప్పాడు రింగ్, టిక్కిల్ రోడ్, మదర్ థెరిస్సా జంక్షన్, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, హెచ్‌టి లైన్ రోడ్, ప్రాంతాల్లో పర్యటించారు. రామవరప్పాడు రింగు వద్ద అభివద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. జంక్షన్ వద్ద గల ఫౌంటెన్ , మన విజయవాడకు కొత్త అలంకరణగా నిలిచిన యూనికాన్ (రెక్కల గుర్రం)నూ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హరితంతో నింపి, కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మదర్ థెరిస్సా జంక్షన్ వద్ద జరుగుతున్న జంక్షన్ అభివద్ధి పనులనూ కమిషనర్ పరిశీలించారు. ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి సరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న సివేజ్ ట్రాన్స్ఫర్ ప్లాంట్‌ను పరిశీలించి త్వరతగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెచ్‌టి లైన్‌రోడ్‌ను పరిశీలించి, రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్, సూపరిండెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

నగరంలో పర్యటిస్తున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

పోప్ ఫ్రాన్సిస్ మృతికి సంతాపంగా ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పోప్ ఫ్రాన్సిల్ తుదిశ్వాస విడవడంతో విజయవాడ కథోలిక పీఠంలో విషాదఛాయలు నెలకొన్నాయి. విజయవాడ కేథలిక్ డయోసిస్ బిషప్ మోస్ట్ రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్ తదితర డయోసిస్ గురువులు ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. బిషప్ జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గురువులు, సిస్టర్లు కథోలికలు పోప్ ఫ్రాన్సిస్ చిత్ర పటం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎంపి శివనాథ్ సంతాపం

ప్రజాశక్తి - విజయవాడ : పోప్ ఫ్రాన్సిస్ తన జీవితాన్ని సహనం, ప్రేమ, వినమ్రతతో మానవాళి సేవకే అంకితం చేశారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. ఎంపి సోమవారం ఒక ప్రకటన చేస్తూ... కేవలం కాథలిక్ సంఘానికే కాదు ప్రపంచ వ్యాప్తంగా అన్ని మతాల మధ్య సౌహార్దాన్ని పెంపొందించేందుకు ఆయన చేసిన కషి అపూర్వమైనదని కొనియాడారు. పేదలు, వలసదారులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు ఆయన సేవా దక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.

కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ

దక్షణాది రాష్ట్రాలలోని వివిధ నగరపాలక సంస్థల్లో అభివద్ధిని అధ్యయనం చేసేందుకు నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో బయలుదేరిన నగరపాలక సంస్థ కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర బయలుదేరిన బస్సును నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈబందంలో 24 మంది వైసిపి కార్పొరేటర్లు, 17 మంది టిడిపి కూటమి కార్పొరేటర్లు, ఇద్దరు కో-ఆప్టేడ్ సభ్యులతోపాటు యాత్ర సమన్వయకర్తలు బి.కరుణాకర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రజియా షాబినా, పిఆర్‌ఒ, ముగ్గురు సహాయక సిబ్బంది ఉన్నారు. ఈబందం 22న బెంగుళూరు మున్సిపల్ కార్పొరేషన్, 23న మైసూర్ మున్సిపల్ కార్పొరేషన్, 26న మధురై మున్సిపల్ కార్పొరేషన్, 28న నాగర్ కోయిల్ (కన్యాకుమారి) మున్సిపల్ కార్పొరేషన్, 29న త్రివేండ్రం మున్సిపల్ కార్పొరేషన్, మే 3న కోచ్చిన్ నగరాల్లో చేపట్టిన అభివద్ధి, వివిధ ప్రాజెక్టలను పరిశీలిస్తుంది. ఆయా నగరాలలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అధ్యయనం చేస్తుంది.

జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

శంకుస్థాపనలో ఎంపి శివనాథ్, ఎంఎల్ఏ గద్దె

పలు రోడ్లకు ఎంపి, ఎంఎల్ఏ శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ సమగ్రాభివద్ధితోపాటు సుందరీకరణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి నగరంలోని 4వ డివిజన్లో పలు సీసీ రోడ్లకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. 4వ డివిజన్ శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలోని రోడ్ నెంబర్ 5కు, భారతి నగర్ లో 13వ, 14వ,15వ,10ఎ, 4ఎ రోడ్లకు సుమారు రూ.2 కోట్లతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ నగరాభివద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దష్టిపెట్టారని, అందుకే నగరంలోని రోడ్ల అభివద్ధి పనులు శరగవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో గద్దం బాల వెంకట రవికుమార్, వక్కలగడ్డ శ్రీకాంత్ తదితరులు

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో అమరావతి 'ఐ' హాస్పిటల్ సహకారంతో గాంధీనగర్‌లోని విజయవాడ ఛాంబర్ భవన్లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య సేవా శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ నేత్ర వైద్య శిబిరాన్ని విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్ ప్రారంభించారు. హాస్పిటల్ గౌరవ అధ్యక్షుడు వావిలాల రజనీకాంత్ శర్మ పర్యవేక్షించారు. ఛాంబర్ సభ్యులు, వివిధ వ్యాపార సంస్థల సిబ్బంది, ముఠా కార్మికులు 150 మంది వరకు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. దష్టి దోషాలపై వైద్యులు పరీక్షలు జరిపి, అవసరమైన వారికి మందులు అందజేశారు. విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, కమిటీ మెంబర్లు కొత్త దుర్గా శ్రీనివాస్, జాలాది వెంకటేశ్వరరావు, ఎం.రామగోపాలరావు, మాజేటి చంద్రమోహనరావు తదితరులు నేత్ర వైద్య శిబిరంలో పాల్గొని తమ సేవలు అందించారు.

సిపి కార్యాలయంలో 100 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ప్రజల నుండి 100 ఫిర్యాదులను స్వీకరించారు. సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డిసిపి ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 48, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 18, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 09, మరియు వివిధ మోసాలకు సంబంధించినవి 11, కొట్లాటకు సంబంధించినవి 2, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 12 ఉన్నాయి.

సిపి కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఉదయరాణి

మహిళా పోలీసు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - కంకిపాడు : మహిళా పోలీసు సిబ్బంది ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు సూచించారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరులోని టాప్‌స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సోమవారం సురక్ష ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ కె.వి.నరసయ్య నేతృత్వంలో టాప్‌స్టార్ ఎమ్‌డి తాతినేని శ్రీనివాస్ సౌజన్యంతో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీసులకు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 350 మంది వరకు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ మహిళా పోలీసు సిబ్బంది పని వత్తిడి కారనంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని, కేన్సర్‌పై అవగాహన లేక పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. సురక్ష నరసయ్య మాట్లాడుతూ సిపి సూచనలతో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఉచితంగా కేన్సర్ ఇంజెక్షన్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి సరిత, టాప్‌స్టార్ ఎమ్‌డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సిపి ఎస్.వి.రాజశేఖరబాబు, చిత్రంలో డిసిపి సరిత, సురక్ష జిల్లా కన్వీనర్ కె.వి.నరసయ్య, టాప్‌స్టార్ ఎమ్‌డి తాతినేని శ్రీనివాస్ తదితరులు

వికలాంగులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : వికలాంగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహారాన్ని జీవితంలో ఉన్నత శికరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆరుగురు దివ్యాంగ విద్యార్థులకు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ల్యాప్‌టాప్‌లు, వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరుగురు డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.35 వేల విలువైన ఆరు ల్యాప్ టాప్‌లను, ఒక విద్యార్థికి రూ.3,500 విలువైన వినికిడి యంత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజు, డిఆర్‌డిఏ పిడి ఏఎన్‌వి నాంచారరావు పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, 1930 టోల్ ఫ్రీతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్, సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, సిసిఆర్‌బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్‌పై బ్యాంకర్లతో సమావేశాలు

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నందిగామ, తిరువూరు సబ్ డివిజన్ల పరిధిలోని బ్యాంకుల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ల పరిధిలోని పోలీసు స్టేషన్ల అధికారులు వారి సిబ్బందితో కలిసి సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ తదితర సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేసి మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. అపరాధ రుసం చెల్లించాలని బెదిరించి డబ్బులు బదిలీ చేయిస్తున్నారని వివరించారు.

ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 13, ఇంజనీరింగ్ 3 , రెవెన్యూ సంబంధించినవి 3, మొత్తం కలిపి 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈకార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కష్ణ నాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షనే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్ఏ గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గర్భిణి స్త్రీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. 7వ పౌష్టికాహార పక్షోత్సవం (పోషణ్ పఖ్వాడా) సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జడ్‌పి మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధా పాల్గొన్నారు.

రంగ నాయకులుకు చంద్రన్న సేవారత్న పురస్కారం

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు పోలుదాసు రంగనాయకులు చంద్రన్న సేవా రత్న అవార్డును స్వీకరించారు. విజయవాడ గాంధీనగర్‌లోని కందుకూరి కళ్యాణమండపంలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకూ చంద్రన్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ అండ్ ఎస్ఐఎఫ్ఎఎ అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ నిర్వహణలో పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ వారి 44వ జాతీయస్థాయి నాటిక పోటీలు జరిగాయి. రంగనాయకులు రంగస్థల, బుల్లితెర, వెండితెర నటుడుగా ఉన్నారు. వెలగలేరు గ్రామంలో ఆదర్శ గ్రామీణ సాంస్కృతిక సేవా సంస్థను ఏర్పాటు చేశారు. తాడేపల్లికి చెందిన అరవింద ఆర్ట్స్ సంస్థ ద్వారా కళారంగంలోకి ప్రవేశించిన ఆయన అనేక కళాపరిషత్‌ల నాటక, నాటిక పోటీల్లో పాల్గొన్నారు. కళారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ సంస్థ ప్రతినిధులు ఈ పురస్కారాన్ని అందజేసి సత్కరించారు.

CHANGE OF SURNAME

I, KAKKU KANYA KUMARI W/o. MARAMREDDY NAGENDRA BABU (old name) Resident of D.No.1-4-85, RTC Work Shop Road, Bhavanipuram, Vijayawada, NTR District, Andhra Pradesh-520012. My Name has been changed to LAKKU KANYA KUMARI W/o. MARAMREDDY NAGENDRA BABU (New name). Hereafter my name is known as LAKKU KANYA KUMARI W/o. MARAMREDDY NAGENDRA BABU.

CHANGE OF NAME

I, NARRA JAGADISH S/o. KRISHNA RAO (old name) Resident of D.No.6-69/1, Kolafaram Bazar, SER Center, Prasadampadu, Vijayawada Rural, NTR District, Andhra Pradesh-521108. My Name has been changed to NARRA JAGADEESH S/o. KRISHNA RAO (New namae). Hereafter my name is known as NARRA JAGADEESH S/o. KRISHNA RAO.

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
E.P. No. 184/2024 in ACP No. 315/2021

Between :
M/s Sriram Chits (India) Pvt. Ltd., Patamata Branch, Vijayawada ... DHR
T.Siva Naga Raju ... JDRs
To,
JDR-1 : T.Siva Naga Raju, S/o Radha Krishna, Hindu, Male, aged about 48 years, Occupation : Business, R/o. D.No. 11-23/6, Akkineni Residency, Salipeta, Balaji Nagar 3rd Line, Penamaluru, Vijayawada.

పై నెంబరు ఇ.పి.లో DHR Company వారు JDR-1 పై డిక్రీబాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/or R21 R43 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై ఇ.పి.లో 1వ జెడిఆర్‌కు U/or R21 R43 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. 28-4-2025 శ్రీ కోర్టువారు వాయిదాగా వేసివున్నారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు 1వ జెడిఆర్‌పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 28-4-2025

రాజశేఖర్, దాసరి.
విజయవాడ-10

IN THE COURT OF THE JUNIOR DIVISION CIVIL JUDGE COURT AT MOVVA
IA No: 1/2023 in OS No: 222/2023

Between :
Tummala Saradha W/o Madhusudhana Rao, Hindu, age about 55 years, R/o D.No. 12-94, Ramanagaram H/o Lakshmipuram Village, Challapalli Mandal, Krishna district. .... Plaintiff

AND

Potharalanka Naga Srinivasa Rao, S/o Venkata Swamy, Hindu, age about years R/o Ramanagaram, H/o Lakshmipuram Village, Challapalli Mandal, Krishna district. ..... Defendant

పై దావా IA No: 1/2023 మరియు OS No: 222/2023 నందు ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం ది. 25-4-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారాగానీ కోర్టు ఎదుట హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 25-4-2025

ఇట్లు
వై.చిన్నారావు,
అడ్వకేట్, మొవ్వ.
సెల్ నెం.9849424577.

గ్రామపంచాయతీ కార్యాలయం, ధర్మవరప్పాడు తండా
టెండరు ప్రకటన

తేది : 06-3-2025

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, ధర్మవరప్పాడుతండా గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 10-3-2025 మధ్యాహ్నం 12 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.10-3-2025 తేదీ మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు-9	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
2.	మంచినీటి నిర్వహణ-2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	5,000/-
3.	వీధి దీపాల నిర్వహణ-2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	
	మొత్తం - 13		

గమనిక : గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ గుగులోతు మణి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ధర్మవరప్పాడుతండా

సం॥ జి.సైదానాయక్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ధర్మవరప్పాడుతండా

ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఓపి బ్లాక్, ప్రసూతి వార్డు, తదితర వార్డులన్నిటిని చుట్టూ కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న రోగులతో ముఖాముఖి మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు ముఖ్యంగా ప్రసవం జరిగినప్పుడు ఎలా ఉన్నాయి, ఆహారం, డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేదా అనే విషయాలపైన వారిని విచారించారు. అన్ని బాగున్నాయని రోగులు జిల్లా కలెక్టర్కు చెప్పగా కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దారు సురేష్ కుమారు, ఎంపీడీవో శేషగిరిరావు, హెచ్ డి ఎస్ చైర్పర్సన్ జయదేవ్, డాక్టర్ స్వరూప, సిస్టర్ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. శాసనసభ్యుని కార్యాలయంలో గన్నవరం మండల అధికారులతో యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరంలో డ్రైనేజీ సమస్య మొత్తానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. క్లోజ్డ్ సీసీ డ్రైన్స్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయాలని ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే కార్యక్రమం లో భాగంగా గ్రీనరీ, డ్రైన్స్, మరియు రోడ్ల అభివద్ధికి త్వరితగతంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశానికి ఎండివో స్వర్ణలత, తహసీల్దార్ శివయ్య, గ్రామీణ నీటిసరఫరా అధికారులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణపై కెవిపిఎస్ నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : కుల బహిష్కరణ పేరుతో పెత్తందారులు పిఠాపురం నియోజకవర్గంలో దళితులపై సాగించిన ధమనకాండను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడానికి నిరసనగా సోమవారం గన్నవరంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో నిలబడి దళితులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. దళితులపై జరిగిన అన్యాయానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలని, కుల వివక్ష నశించాలని నినాదాలు చేశారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో ఇంకా దళితుల ఎడల చిన్న చూపు, కుల బహిష్కరణలు వంటి కార్యక్రమాలు జరగడం సిగ్గుచేటు అని మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దళితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. దళితుల ఎడల కుల వివక్షతతో వ్యవహరించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో గన్నవరం పంచాయతీ వార్డు సభ్యులు గుండె మెడ ఉదయభాస్కర్ రావు,కళ్ళం రాంబాబు, ఏసు దాసు, ఆంథోని, మిరప నాగేశ్వరరావు, దాదా పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

దేశభక్తికి ప్రతీక ఎన్‌సిసి : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విలువలతో కూడిన క్రమశిక్షణకు, దేశభక్తికి ఎన్సిసి ప్రతీక అని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అన్నారు. స్థానిక చిలకలపూడి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎన్సిసి క్యాడెట్ల క్యాంప్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ తానుకూడా విద్యార్థి దశలో ఎన్సిసి క్యాడెట్ నే అని అప్పటి అనుభవాల్ని గుర్తు చేసుకున్నారు. ఎన్సిసి ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేసారు. ఎన్సీసీ శిక్షణలో తీసుకున్న రైఫిల్ ట్రైనింగ్ ఉద్యోగం వచ్చాక పోలీసు శిక్షణలో ఎంతో ఉపయోగపడిందని స్పష్టం చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా చదువును మాత్రం నిర్లక్ష్యం చేయకుండా లక్ష్య సిద్ధితో జీవితంలో ముందుకు సాగినప్పుడే చరిత్ర సష్టించగలమని ఉద్బోధించారు. జిల్లా విద్యా శాఖాధికారి పి వి జె రామారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితం లో విద్యార్థి దశ ఎంతో కీలకమని , అలాంటి విద్యార్థి దశకు ఎన్ సి సి శిక్షణ మరింత వన్నెచేకూరుస్తుందన్నారు. అనంతరం ఎన్ సి సి క్యాడెట్లకు క్యాంప్ కిట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు డీవీఆర్, పాఠశాల ఎన్సీసీ ఆఫీసర్ అప్పినేడి వెంకట రామాంజనేయులు (రాము), ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : గర్భవతులు, బాలింతలు రోజూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో స్వర్ణలత తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. స్వర్ణలత మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు పెట్టాలన్నారు. జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, సిడిపిఓ వెంకటలక్ష్మి, సూపర్వైజర్ పద్మావతి, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం గూడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం – 4 నందు సీడీపీఓ కె గ్లోరీ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా. మధుసూదనరావు మాట్లాడుతూ పోషకాహార లోపం వలన జరిగే నష్టాలు, పోషకాహార విలువలను గూర్చి వివరించారు. సర్పంచ్ లింగం సులోచనరాణి , ఐసిడియస్ సూపర్వైజర్ కె యు వి ఉషశ్రీ , అంగన్వాడీ టీచర్స్, ఆయాలు మరియు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్దానిక 13వ వార్డు 1, 2 & 3 అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పోషకాహార – పక్షోత్సవంలో ముఖ్య అతిధిగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సిడిపిఓ) ఏ. విజయ ఫ్లోరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, వ్యాయామం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి, బాలికల కోసం ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సహించే విధంగా పోస్టర్‌ను చూపించి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ కె. నాగజ్యోతి, టిడిపి నాయకులు జి.అజయ్, హెచ్ఎం పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ సేవా పథకంలో భాగంగా గన్నవరం వెటర్నరీ పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం సోమవారం సావర గూడెం గ్రామంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. గ్రామ సర్పంచ్ అట్ల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెటర్నరీ వైద్యులు టి. శ్రీనివాసరావు, కమలాకర్, సుధాకర్ రెడ్డి, కిరణ్మయి పాల్గొని జీవాలకు మందులు వేశారు. టిడిపి నాయకులు రామకష్ణ పాల్గొన్నారు.

అంబటి బ్రాహ్మణయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి -నాగాయలంక : దివిసిమ సీనియర్ నాయకులు ,మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్ల మెంటు సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య 12వ వర్ధంతిని సోమవారం వివివిధ రాజకీయ పార్టీల నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నాగాయలంక గ్రామంలోని అంబటి బ్రాహ్మణయ్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, అవనిగడ్డ వైసీపీ సమన్వ యకర్త, సింహాద్రి రమేష్ బాబు, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలో గల కూటమి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే కోడూరు మండలం, (ఉల్లిపాలెం–భవానీ పురం బ్రిడ్జి) అంబటి బ్రాహ్మణ య్య వారధి వద్ద ఉన్న ఆయన విగ్రహాన్నికి (ఆయన తనయుడు) మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరి ప్రసాద్ మాలలు వేసి నివాళు లర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అంబటి బ్రాహ్మణయ్య వర్ధంతిని తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద బ్రాహ్మణయ్య చిత్రపటానికి దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, పార్టీ నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు.

అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి - గుడివాడ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం శ్యామలాంబ రైస్ మిల్లు సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. తాలూకా ఎస్ఐ చంటిబాబు తెలిపిన ప్రకారం 21వ తేదీ తెల్లవారుజామున 03:30 గంటల ప్రాంతంలో గుడివాడ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన తడంకి రాకేష్(19) తన స్నేహితుడు వరుణ్‌తేజ్‌తో కలిసి చర్చి కార్యక్రమానికి హాజరైన తర్వాత తన మోటార్‌సైకిల్‌పై గుడివాడ నుండి చౌటపల్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వారు శ్యామలంబ రైస్ మిల్లు సమీపానికి చేరుకున్నప్పుడు మోటార్‌సైకిల్ అదుపుతప్పి రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన లారీను వెనుక నుండి ఢీకొట్టడంతో వారికి తీవ్రమైన రక్త గాయాలయ్యాయి. వెంటనే వారిని గుడివాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్, రాకేష్‌ను చనిపోయినట్లు నిర్ధారించారు. వెనుక కూర్చున్న వరుణ్‌తేజ్‌ను మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని జీజీహెచ్‌కు తరలించారు. దీనిపై గుడివాడ రూరల్ ఎస్ఐ నంబూరి చంటి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు రాకేష్

నిరాహార దీక్షలో పాల్గొన్న టిడ్కో కాలనీ వాసులు

టిడ్కో కాలనీవాసుల ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళ రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు ఇళ్లపైకి వచ్చి తీవ్రంగా బెదిరించి, దౌర్జన్యంగా చేస్తున్న వసూళ్లు ఆపాలని, ఎమ్.ఎల్.ఏ వెనిగండ్ల రాము ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శులు నాగవాణి, సంబంగి రంగమ్మ, అప్పల నాయుడు, కమిటీ సభ్యులు హైమవతి, ప్యారి పాల్గొన్నారు

గాయపడిన విద్యార్థినికి సాయం

ప్రజాశక్తి-గన్నవరం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇంజినీరింగ్ విద్యార్థికి 28 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సోమవారం విజయవాడ సైబర్ క్రైం సిఐ గున రాము చేతుల మీదుగా అందజేశారు. గత ఏడాది ఆగష్టు 14వ తేదిన ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల్లో బి టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న వందన అనే విద్యార్థిని కళాశాల నుంచి వస్తూ లారీ ఢీకొనడంతో తీవ్రంగా తీవ్రగాయాలయ్యాయి. కళాశాల అధ్యాపకురాలు నిత్య ద్వారా సమాచారం తెలుసుకున్న ఉమెన్స్ ఎంపర్మెంట్ గ్రూపు సభ్యులు స్పందించి సుమారు 28 వేల రూపాయలు సాయం చేయటకు ముందుకు వచ్చారు. అ నగదును సైబర్ క్రైం సిఐ గుణ్ణం రాము చేతులు మీదుగా వందన, అమె తల్లికి అందజేశారు.

మొవ్వలో మూడు అర్జీలు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ తాహసిల్దార్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక–మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం) కార్యక్రమంలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ కే మస్తాన్ వివరించారు. భూమి సర్వే కోసం, ఇంటిస్థలం కోసం, పంచాయతీ స్థలం స్వాధీనం చేసుకోవడం కోసం దరఖాస్తులు అందినట్లు ఆయన వివరించారు.



సిద్ధార్థలో యువ కవి సమ్మేళనం

కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న యువతీ యువకులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మహాకవి శ్రీశ్రీ కవితాసంపుటి మహాప్రస్థానం జాతీయ కట్టడమని, చారిత్రక వారసత్వ సంపద లాంటిదని ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ రావులపాటి సీతారాం అన్నారు. విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం సోమవారం ఉదయం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన యువకవి సమ్మేళనానికి సీతారాం సంచాలకత్వం వహించారు. మహాప్రస్థానం ముద్రణ జరిగి ఏడున్నర దశాబ్దాలు కావస్తోందని, ఇప్పటికీ దాని ప్రభావంతోనే యువ కవులు రాస్తున్నారని, అందుకు శ్రీశ్రీ దకృథ నిర్దేశం, కరవాలం లాంటి భావతీవ్రత ఒక కారణమని, జలపాతశైలి మరో కారణమన్నారు. ఆకలి దశాబ్దం 30 వ దశకంలో కవితలల్లిన మహాకవి శ్రీశ్రీ సమాజానికి, ఆధునిక కవిత్వానికి దిశానిర్దేశం చేశారన్నారు. సినీ రచయిత కట్టా సిద్ధార్థ, వర్ధమాన కవి తంగిరాల సోని, మాస్టర్ మైండ్స్ ఇంటర్ విద్యార్థిని పి.ఎస్.ఎస్.జి. చిన్మయి, పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ విద్యార్థులు ఆర్. స్రవంతి, పి.ఎలిజబెత్ రాణి, వైద్య విద్యార్థిని నాగిశెట్టి రుషశ్రీ, పిన్నమనేని సిద్ధార్థ దంతవైద్య కళాశాల విద్యార్థి కునుకు మోనిష్, శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల డిగ్రీ విద్యార్థులు జి.ధరణి, పి.విజయకుమారి, కె.బి.ఎన్. కళాశాల అధ్యాపకుడు పవన్ కుమార్, విద్యార్థిని బి. భారతిబాయ్ కవితలు వినిపించారు. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి బి.వి.ఎస్. ప్రకాష్, పి.బి. సిద్ధార్థ ప్రిన్సిపాల్ డా.మేకా రమేష్, సిద్ధార్థ మహిళాకళాశాల ప్రిన్సిపాల్ కల్పన ప్రసిద్ధకవి సీతారాంతోపాటు యువకవులను సత్కరించారు. ఈ కవితాగోష్ఠిని తెలుగు శాఖాధిపతి డా. ఎన్. శివకుమార్, సహాయక ఆచార్యులు డాక్టర్ సశ్రీ పర్యవేక్షించారు.

హెచ్‌పివి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

ఆంధ్రా ఆసుపత్రిలో హెచ్‌పివి ఉచిత వ్యాక్సిన్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ సినీ నటుడు మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో ఆంధ్ర హాస్పిటల్స్‌లో ఉచిత హెచ్.పి.వి. వాక్సిన్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం రోడ్డులోని ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రా ఆసుపత్రిలో చిన్నపిల్లల సేవల విభాగాధిపతి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ పి.వి.రామారావు, ఫీటల్ మెడిసిన్ స్పెషలిస్ట్, డైరెక్టర్ డాక్టర్ పాతూరి పద్మ మాట్లాడుతూ, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వాక్సిన్, సెర్వికల్ కాన్సర్ రాకుండా నివారించేందుకు ఇచ్చే వాక్సిన్, బాలికలకు మరియు మహిళలకి విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ లో ఉచితంగా వాక్సిన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్యాంపు మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో ఆంధ్ర హాస్పిటల్స్‌లో 9ఏళ్ళ నుంచి 45 సంవత్సరాల లోపు బాలికలకు రెండు డోసులు మరియు మహిళలకి మూడు డోసులు చొప్పున ఇస్తామన్నారు. ఒక్కో డోసు ఖరీదు రూ.2వేలు కాగా.. మొత్తానికి ఒక్కొక్కరికి రూ.6వేలు వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. మహేష్ బాబు ఫౌండేషన్ నుంచి అందజేసి రూ.40 లక్షలతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల్లో వచ్చే కాన్సర్‌లలో సెర్వికల్ కాన్సర్ ముఖ్యమైందని, దానిని నివారించటానికి ఈ వాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ అవసరమైన పలువురు చిన్నారులు, మహిళలకు డాక్టర్ పి.వి.రామారావు, డాక్టర్ పాతూరి పద్మ పర్యవేక్షణలో ఆసుపత్రి సిబ్బంది వ్యాక్సిన్ వేశారు.

కంఠస్థ శ్లోకాల్లో భారతి ప్రథమం

ప్రజాశక్తి-గంపలగూడెం: భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీల్లో భారతికి ప్రథమ స్థానం దక్కింది. ఇటీవల మైసూర్ కు చెందిన దత్తపీఠం ఆన్లైన్ ద్వారా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీల్లో గంపలగూడెం కు చెందిన గుడివాడ భారతి ప్రథమ స్థానాన్ని సాధించి, గోల్డ్ మెడలకు ఎంపికైనారు. త్వరలో మైసూర్లో నిర్వహించనున్న ప్రోత్సాహకాల కార్యక్రమంలో మెడల్ అందుకుంటారు. పోటీలో భారతి పాల్గొనడం మొదటిసారి కావడం విశేషం.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను అనేక మాధ్యమాల ద్వారా ప్రలోభాల

గురిచేసి వారి నుండి డబ్బులు కాజేయడం జరుగుతుందని కనుక సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కమీషనర్ ఉత్వరుల మేరకు నందిగామ ఏసిపి తిలక్ ఆదేశాలతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని 15 బ్యాంకుల అధికారులతో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు బ్యాంకుల ద్వారానే ఎక్కువగా జరుగుతూ ఉండటం వలన ప్రజలను అప్రమత్తం చేస్తూ బ్యాంకులు ద్వారా జరిగే ఆర్థిక నేరాలను అరికట్టాలని బ్యాంక్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగిందని అయినప్పటికీ సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతూనే ఉన్నాయని సైబర్ నేరాలను పూర్తిగా నియంత్రించాలంటే బ్యాంకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ ఎస్సై రాజు, చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

20న సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

లేబర్ కోడ్స్‌పై ప్రచురించిన పుస్తకాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పారిశ్రామిక వాడ, కొండపల్లి హెచ్.పీ గ్యాస్ హెచ్‌పి ఆయిల్ కంపెనీల వద్ద కార్మికులతో జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ కార్మికులు మరింత ఉధతంగా పోరాటాల్లో పాల్గొనాలని, మే ఒకటి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మరియు కార్మిక హక్కుల కోసం, మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు ఉదతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. పని గంటల పెంపు, పని భారం, అరకొర జీతాలు, కార్మికుల సంక్షేమాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టి అంబానీ ఆదాని వేలకోట్ల రూపాయలు సబ్సిడీల పేరుతో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేటీకరణకు ఆజ్యం పోస్తుందని అన్నారు. కార్మికుల పని గంటలు పెంచి శ్రమ దోపిడీకి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు సిఫార్సు చేయడం దుర్మార్గమన్నారు. కార్మిక హక్కులు కాల రాస్తే సిఐటియు కార్మికుల పక్షాన ఉధతం పోరాటాలు నిర్వహించి అడ్డుకుంటామని హెచ్చరించారు. కనీస వేతనాలు చట్టం , పిఎఫ్ ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు కార్మికులకు కల్పించడంలో కేంద్రం రాష్ట్రం ప్రభుత్వాలు విఫలం కావడం, కార్పొరేట్లకు దాసోహం చేస్తున్నారన్నారు. లేబర్ కోడ్స్‌పై ప్రచురించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి సి ఎల్ డ్రైవర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ సుందర్‌రావు సెక్రెటరీ పి శేషగిరి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి శేఖర్, సెక్రటరీ పి రాజశేఖర్‌బాబు, ఉపాధ్యక్షుడు చెన్నారావు,పిచ్చయ్య, సుబ్బారావు, నాయకులు రమేష్, రాంబాబు రెడ్డి, శేఖర్, బాబు, గోపికృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేటలో ఉపాధి హామీ పని ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు సోమవారం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత 13 వారాలుగా ఉపాధి హామీ బకాయిలు రావాల్సి ఉందని మండలంలో మార్చి నాటికి రూ.4 కోట్లు ఉపాధి హామీ బకాయిలు ఉన్నాయని ప్రభుత్వం ఉపాధి హామీ బకాయిలను వెంటనే చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కల్పన, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎస్ ప్రీమియర్ లీగ్ విజేత కార్తీక్ సీసీ

ప్రజాశక్తి-భవానీపురం

సుజనా ఫౌండేషన్, కేశినేని ఫౌండేషన్, ఎమ్ కే బేగ్ ట్రస్ట్ సహకారంతో అనిల్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎస్-ఎస్ఎస్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో వన్‌టౌన్‌కు చెందిన కార్తీక్ సిసి టీం జట్టు విజేతగా నిలిచింది. సోమవారం అమ్మ క్యాటరర్స్, కార్తీక్ సీసీ టీం మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కార్తీక్ టీం గెలుపొందింది. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ఎస్ బేగ్ విజేతలకు బహుమతులు అందజేశారు. సుజనా ఫౌండేషన్ సహకారంతో విజేతలైన కార్తీక్ టీంకు రూ.లక్ష చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ కో ఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, సుజనా ఫౌండేషన్ ఇంచార్జ్ హరీష్, యేదుపాటి రామయ్య, తిరుపతి అనూష, కప్పగంతుల శివశర్మ, సుధాకర్, కాకాని తరుణ్, కనకారావు, ఏలూరు సాయి శరత్, పగడాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు దేవవరపు సాయి రుత్విక్ 25,116 రూపాయలు, కోదాడ పట్టణానికి చెందిన మంచికంటి జనార్ధన్ 10,116 రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ సిబ్బంది శ్రీ స్వామివారి వస్త్రాలు, ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వరప్రసాద్, ధర్మకర్తల మండల చైర్మన్ భరద్వాజ్ తెలిపారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

మైలవరంలో...

ప్రజాశక్తి-మైలవరం: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని స్థానిక ఆరో వార్డు లోని ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి గోపాల్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల మీది మీ ఊరి బడిని కాపాడుకుందాం అంటూ ఇంటింటి సర్వే నిర్వహించి బడి బయట ఉన్న ఇద్దరు చిన్నారులను సోమవారం పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలుఉన్నాయని ప్రభుత్వం విద్యార్థుల కొరకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్, అంగన్వాడీలు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

వత్సవాయి: ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారంగా 80 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను సమీప ప్రాథమిక పాఠశాలలో జాయింట్ చేయడం వల్ల ట్రాన్సిషన్ కార్యక్రమంలో భాగంగా పై తరగతులు ప్రమోషన్ చేస్తూ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల నుండి డ్రాప్స్ లేకుండా పూర్తి బాధ్యత వహిస్తూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు మక్కపేట, గోపినేనిపాలెం పాఠశాలలో డ్రాప్ అవుట్స్ పిల్లలను జాయిన్ చేయడం జరిగింది.

వత్సవాయిలో...

ఇప్పటివరకు19,509 అర్జీలు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యంత శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మెప్మా పిడి సాయిబాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం సిహెచ్ పద్మావతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యంగా వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. కలెక్టర్ వేదిక దిగి దివ్యాంగుల దగ్గరికి వచ్చి వారి సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20,768 అర్జీలు అందగా అందులో 19,509 అర్జీలు పరిష్కరించారని, ఇంకనూ 1259 అర్జీలు సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సోమవారం జరిగిన మీ కోసం కార్యక్రమం లోమొత్తం 201 అర్జీలు అందినట్లు కలెక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. అనంతరం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552 300009, సైబర్ క్రైమ్ నివారణకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి ఇన్, మహిళలు చిన్నారుల భద్రతకు శక్తి యాప్ ఉపయోగించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాలను, గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో కన్నమ నాయుడు, డ్వామా డి ఆర్ డి ఏ పిడీలు శివప్రసాద్, హరి హరనాథ్, డిఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజలపై పన్నుల భారాలు తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చిందనీ, కానీ అధికారంలోకి తర్వాత హామీలు మరిచిందని, సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణ ప్రాంత ప్రజలపై పన్నుల మోత భారాన్ని తగ్గించాలని కోరుతూ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజలపై పన్నుల మోత తప్పడం లేదని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన విలువ ఆధారిత ఆస్తి పన్ను విధానాన్ని ఈ కూటమి ప్రభుత్వం సాగిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, టి చంద్రపాల్, ఎండి యునాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బందరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : కమిషనర్

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగరంలో పార్కులను అభివద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందజేస్తామని, మచిలీపట్నం నగరాన్ని అన్ని రంగాలలోనూ అభివద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తామని నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్, చోడే వీర వెంకట సత్య బాపిరాజు పేర్కొన్నారు. 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పివి ఫణి కుమార్‌తో కలిసి సోమవారం మచిలీపట్నం నగరం లో శ్రీ రాయపాటి శ్రీరాములు మెమోరియల్ పార్క్, ఇండోర్ స్టేడియంలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 45వ డివిజన్‌లోని సిడింబి అగ్రహారంలో గల మున్సిపల్ పార్కును ప్రభుత్వ సహకారంతో మరింత అభివద్ధి చేస్తామన్నారు. డివిజన్‌లో ఇండోర్ స్టేడియం వర్షం వస్తే మునిగి పోతోందని స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేడియంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా మెరక చేయిస్తున్నామన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ వ్యవస్థను మరింత అభివద్ధి చేయనున్నట్లు చెప్పారు.

ఘనంగా 'నవభారత్ హైస్కూల్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు ఏది మంచి ఏది చెడు అనే విషయాలు కూడా వారికి నేర్పించాలని, నైతిక విలువలను వారికి తెలియజేయాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి శివప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం ఆయన ముస్తాబాద నవభారత్ హైస్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా పాల్గొనాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కిడ్స్ కాన్వకేషన్ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ విశేషంగా అలరించాయి. ఈకార్యక్రమంలో లయన్స్ జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, వి సి ఎస్ అండ్ టి ఏ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్, గవర్నింగ్ బాడీ సభ్యులు ఆరుమళ్ళ మోహన్ రెడ్డి , సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షులు గుండె స్లీబా, పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జాకీర సూల్తానా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

12 మందికి కారుణ్య నియామకపత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అంకిత భావంతో విధులు నిర్వహించాలని కొత్తగా నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో మీకోసం సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖకు చెందిన 12 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వారిలో 8 మంది జూనియర్ అసిస్టెంట్లు కాగా, ఒకరు సచివాలయ కార్యదర్శి, ముగ్గురు ఆఫీస్ సబార్డినేట్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, జడ్పీసీఈవో కన్నమ నాయుడు, డ్వామా డిఆర్డిఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, పౌరసరఫరాల సంస్థ డిఎం సి హెచ్ పద్మావతి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. కంకిపాడు గ్రామ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకర శివ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బోయిన నాగరాజు, హాస్పటల్ చైర్పర్సన్ బోయిన రోహిణి, పచ్చిపాల శేఖర్, సుంకర సురేష్, పిచ్చుక రవి పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి ముంజలూరు, మలపరాజు గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ సహకారంతో పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారులు అందరూ కష్టపడి బాగా చదువుకోవాలని, విద్యతోనే ఏదైనా సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల టిడిపి కన్వీనర్ కోనపురెడ్డి వీరబాబు, డిసి చైర్మన్ బొర్ర కాశి, బొల్ల శీను, స్కూల్ హెడ్ మాస్టర్ చిట్టి బొమ్మ ధర్మారావు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏజీఅండ్ ఎస్ జి కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కృష్ణా యూనివర్సిటీ జట్టుకు ఏజీఅండ్ ఎస్ జి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు.. ఈనెల 19, 20 తేదీలలో శ్రీ కష్ణవేణి డిగ్రీకళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్ బాల్ పోటీలు బాలుర విభాగంలో విజయం సాధించి ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటు కృష్ణా విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యారు. మే 4 నుండి 8వ వరకు నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరుగునున్న ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కు కళాశాల విద్యార్థులు జె కార్తీక్, కె సుభాశ్, ఎమ్ కుమార్రాజా, వై వీర వాసు. ఎస్ గణేశ్ ఎంపిక కాగా కళాశాలలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ చంద్రబాబు అ భినందించారు.

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 19, 20 తేదీలలో విజయవాడ, శ్రీ కష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరిగిన కష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల సాఫ్ట్ బాల్ పురుషులు పోటీల్లో స్థానిక ఏ.ఎన్.ఆర్. కళాశాల జట్టు పాల్గొనగా ద్వితీయ స్థానం సాధించి జట్టులో జి.భార్గవ్, టి. ప్రభుకుమార్ రాజు, జి.కోటేశ్వరరావు, డి.శివశంకర్‌లు అత్యధిక విశేష ప్రతిభ కనబరచి ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. వీరు కష్ణా విశ్వవిద్యాలయ సాఫ్ట్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ కె.ఎస్. అప్పారావు విజేతలను అభినందించారు.

పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్యకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ అనైడేడ్ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి 25 శాతం ఉచిత విద్య ఒకటవ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె రామారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఫణి ధూర్జటి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం అనుసరించి ఒకటవ తరగతిలో చేరేందుకు డిసడ్వాంటేజ్ గ్రూప్స్ ఆర్ఫన్ హెచ్ఐవి ఎపెక్టెడ్, డిజాబుల్ వారికి 5 శాతం, ఎస్సీ వారికి : 10 శాతం, ఎస్ టీ వారికి: 4 శ్రాతం , వీకర్ సెక్షన్ లో బిసి, మైనారిటీస్, ఓసీలు రూ.1,20,000 లోపు సంవత్సర ఆదాయం కలిగిన వారు అలాగే గ్రామీణ ప్రాంతాల వారు, రూ.1,44,000 లోపు సంవత్సర ఆదాయం గల కుటుంబాల వారు అర్హులన్నారు. దరఖాస్తులు ఈ నెల 19 నుండి .26.లోపు ఆన్లైన్ లో అప్లై చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి రెండు విడతల్లో ప్రైవేటు పాఠశాలల్లో రియంబర్స్మెంట్ పద్ధతిన చేర్పిస్తామన్నారు. ఆన్లైన్ దరఖాస్తులను http://cse.ap.gov.in లో అప్లై చేసుకోవాలన్నారు.

కెయులో ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ఎక్స్‌పో పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూని వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమని కృష్ణా విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ అన్నారు. ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థుల చివరి సెమిస్టర్ ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా సోమవారం ప్రాజెక్టు ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. వర్సిటీలోని అధికారులకు, విద్యార్థులకు తమ తమ ప్రాజెక్టులను వివరించే కార్యక్రమం ప్రతి ఏడాది ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఆనవాయితీగా జరుగుతూ వస్తుంది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎక్స్పోను ఉపకలపతి ఆచార్య కె రాంజీ ప్రారంభించి క్షుణ్ణంగా పరిశీలించి ప్రాజెక్ట్ ఫలితాలను చూసి దానికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని వాళ్లలో ఉన్న ప్రతిభను కొనియాడారు. ఇలాగే మునుముందు కొనసాగించి మేధో శక్తిని పెంపొందించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.వి. బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కళాశాల డీన్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఆచార్య వై. కె. సుందర కష్ణ, ప్రిన్సిపల్ డా. ఆర్. విజయకుమారి, పాల్గొన్నారు.

కోర్టు కేసుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కోర్టు కేసులకు సంబంధించి వకాలత్ గాని, కౌంటర్ అఫిడవిట్లు గాని దాఖలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు.సోమవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులంటే చాలామంది అధికారులు సర్వ సాధారణంగా తీసుకుంటున్నారని, కేసు రేపు వాయిదా ఉండగా ముందు రోజు స్పందిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ముందుగా తెలిసినప్పటికీ దానికి తగ్గ ఏర్పాట్లు చేసుకోకుండా చివరి నిమిషం వరకు ఆగి తన వద్దకు రావడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఎవరైనా జిల్లా అధికారి కోర్టు ధిక్కరణకు సంబంధించి వకాలత్ గాని, కౌంటర్ ఆపిడవిట్లు అని దాఖలు చేయడంలో నిర్లక్ష్యం వహించి కలెక్టర్గా తాను హాజరయ్యే పరిస్థితి తీసుకొస్తే ఉపేక్షించేది లేదని సంబంధిత జిల్లా అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని గట్టిగా చివరిసారి హెచ్చరిక చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, జడ్పీసీఈవో కన్నమ నాయుడు, డ్వామా డి ఆర్ డి ఏ పిడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎస్ఓ పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట పాల్గొన్నారు.

ఆప్కాస్ కార్మికుల బకాయిలు విడుదల చేయాలి

కమిషనర్‌కు సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు వినతి

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఆప్కాస్ మునిసిపల్ కార్మికుల గత నెల వేతనాలు వెంటనే మంజూరు చేయించడానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు నగర కమిషనర్ ధ్యానచంద్రకు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం సత్యబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు రానందున వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 50 డివిజన్లో పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. నగర సమస్యలను విస్మరించి, ప్రజల సొమ్ముతో కార్పొరేటర్లు విజ్ఞాన యాత్ర పేరుతో విహార యాత్రలకు వెళ్లడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన స్టామ్ వాటర్ డ్రెయినేజీ స్కీమ్‌కు సంబంధించిన రూ.289 కోట్లు, రూ.500 కోట్ల ఏపీ గ్రాంట్స్ నిధులు రాబట్టేందుకు కూత వేట దూరంలో ఉన్న వెలగపూడి సచివాలయానికి ఒకసారి కూడా ప్రయాణం చేయని పాలక, ప్రతిపక్షం కార్పొరేటర్లు యాత్రలు చేయడం సిగ్గుచేటన్నారు. కమిషనర్ స్పందిస్తూ కార్మికుల పెండింగ్ వేతనాలు ఈ నెల 22న చెల్లించడం జరుగుతుందని కమిషనర్ హామీనిచ్చినట్లు సత్యబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి బాలదుర్గారావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సత్యబాబు

21వ డివిజన్ సమస్యలపై కాశీనాథ్ వినతి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కృష్ణలంక 21వ డివిజన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. ఈ మేరకు విఎంసిలోని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నగర కమిషనర్ ధ్యానచంద్రకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సిపిఎం నిర్వహించిన ప్రజాచైతన్యయాత్ర సందర్భంగా డివిజన్ ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టికి వచ్చాయన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి అయినా దాని వెంట ఔట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణం కాలేదని, వర్షాకాలంలో ఈ ప్రాంతంలోని గృహాలన్నీ మురుగునీటి ముంపుకు గురవుతున్నాయని అన్నారు. యుజిడి, మంచినీరు, దోమల బెడద, ఔట్‌పాల్ డ్రెయిన్ నిర్మాణం, ఇళ్ల పైకప్పు మార్పు తదితర సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ, నాయకులు కోరాడ రమణ, అప్పలనాయుడు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట: ప్రజా సమస్యలపై తాసిల్దార్‌కు సిపిఎం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా

సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ విసన్నపేట మండలంలో అకాల వర్షాల కారణంగా వాతావరణ పరిణామాల వలన మామిడి పంట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులకు పంట నష్టం పై నష్టపరిహారం పొందుటకు ప్రభుత్వం తరపున అవగాహన పూర్తిస్థాయిలో కలిగించి నష్టపోయిన రైతులకు ఈ క్రాప్ట్ చేయించి నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన మరియు నూతనముగా సొంత ఇళ్ల నిర్మాణాలకై పునాదులతో మరియు మేరువకు సంబంధించి మట్టిని తోలుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని ఎందుకంటే ఇంటి నిర్మాణం పూర్తి చేయాలంటే ముఖ్యంగా అవసరమైనది మట్టేనని మట్టి లేనిదే నిర్మాణాన్ని పూర్తి చేయలేరని కాబట్టి ప్రభుత్వం సంబంధించిన శాఖకు తెలియజేసి ఇంటి నిర్మాణాలకై లబ్ధిదారులకు మట్టిని తోలుకునే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పులిబళ్ల ఏడుకొండలు, రవితేజ, కిషోర్ పాల్గొన్నారు.

ర్యాంకుల సాధనలో 'అక్షర'దే అగ్రస్థానం

ప్రజాశక్తి-నందిగామ: ఇంటర్, ఐఐటి , జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తమకు మరింత ప్రోత్సాహాన్నిచాయని అక్షర కళాశాల

నందిగామ కరస్పాండెంట్, ఛైర్మన్ గడుపూడి శ్రీరామ్ అన్నారు. సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ శ్రీ అక్షర ప్రైమ్ ఏసీలో వెస్ట్ కృష్ణాలో, నందిగామ పట్టణంలో నెంబర్ వన్‌గా నిలిచి స్థిరమైన ఫలితాలను మెరుగైన విద్యా ప్రమాణాలను తాము అందిస్తున్నామని అన్నారు. జెఇఇ మెయిన్స్ -2025 లో జాతీయ స్థాయిలో 14,75,103 విద్యార్థులతో పోటీపడి అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్న మా విద్యార్థి ఎం. కీర్తి పశ్చిమ కృష్ణా లో నెంబర్ వన్ స్థానంలో 117 ర్యాంక్ , టౌన్ సెకండ్ బి.సాత్విక్ 1236 , టౌన్ థర్డ్ బి. రవీంద్ర 1405 ర్యాంక్ లు సాధించామన్నారు. ఒక కాలేజీ మెప్పు కోసం మరో కాలేజీపై కొంతమంది బురద చల్లుతున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-వత్సవాయి: గర్భవతులు ప్రతిరోజు వ్యాయామం చేయటం వల్ల ఆమెతో పాటు గర్భంలో ఉన్న శిశువు కూడా ఆరోగ్యవంతంగా

ఉంటారని ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ భార్గవి అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు 12వ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు .ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిమ కనబర్చడంతో వారిని తంగిరాల సౌమ్య సోమవారం టిడిపి నాయకులు కార్యాలయంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల

యాజమాన్యంతో కలసి ప్రశంసించారు .ఇందుకు గాను జాతీయ స్థాయిలో గ్రాండ్ బహుమతి లాప్టాప్ (1) మొదటి బహుమతి ట్యాబు(1), మూడవ బహుమతి స్మార్ట్ వాచ్(3) నాలుగోవ బహుమతి స్కూల్ బ్యాగ్ (5) ఐదవ బహుమతి మరియు కన్సోలేషన్(57) బహుమతులు గెలుచుకున్నారు. వీరికి బహుమతులు ప్రధానం చేస్తూ శ్రీ చైతన్య మేనేజ్మెంట్ విద్యార్థులను శారీరక, మానసిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివద్ధి చేసే దిశగా ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.

ఉపాధి హామీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు: చీమలపాడు గ్రామ సచివాలయం ముందు గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లా డుతూ ఉపాధి హామీ కార్మికులు 13 వారాలు డబ్బులు రాకపోతే కూలీలు ఏం తిని పని చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రమనే నమ్ముకొని పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మాత్రం డబ్బులు ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావట్లేదని, పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ సొమ్మును దోషి పెట్టటానికి వెనకాట్లే దని ఆయన అన్నారు. ఈమండలంలో రూ.4.10 కోట్ల ఉపాధి బకాయిలు పేరుకుపోయి ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేసి ఉపాధి కూలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక కుటుంబానికి 200 రోజులు పని కల్పించి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు కనీస వేతనాన్ని అమలు చేయాలని, పని ప్రదే శంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూలీలకు వెంట నే డబ్బులు చెల్లించకపోతే ఉపాధి హామీ కూలీ లందరినీ ఏకంచేసి ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆనందరావు అన్నారు. అనంత రం డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని అధికారులకు అందజేశారు. ధర్నాలో ఉపాధి మేట్లు మహమ్మద్, మరీదు బుజ్జి, కల్పన, గాలిషా, హు స్సేన్ బాబు, మిరియాల జయరాజు, సోమా ఆనందరావు సాగర్ల వెంకయ్య, ముల్లగిరి శ్రీనివా సరావు, షాన్ భాష ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పాఠశాలకు సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-తిరువూరు: మండల పరిధిలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన రూ. నాలుగు వేలు విలువ చేసే కంప్యూటర్ టేబుల్, ఛైర్స్ వంటి ఆఫీస్ సామాగ్రిని పాఠశాల ఆంగ్ల ఉపా ధ్యాయుడు ఎం.రాంప్రదీప్ సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. ఆదిలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది వి. సాయిరాం,ఎస్. వి. బి. రాజేంద్ర ప్రసాద్, ఎస్. రామారావు, డి.సుదర్శన్, ఎం.సాంబశివరావు, ఏ. వెంకటేశ్వర్లు, బి. రాము తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్లు వితరణ

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పిన్నిబోయిన లక్ష్మీనారాయణ తన సోదరుడు సత్యనారాయణ జ్ఞాపకార్థంగా వాటర్ బాటిల్స్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాతతో పాటు ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.రాజరావు ఉపాధ్యాయులు అభినందించారు.

10న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-తిరువూరు: వచ్చే నెల 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసులు, న్యాయవాదులు సమన్వయంతో కృషి చేయాలని తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తులు సింధూర, సూర్య తేజ లు పేర్కొన్నారు. సోమవారం కోర్టు ఆవరణ లో కోర్టు పరిధిలోని ఐదు మండలాల చెందిన ఎస్ఐలు, న్యాయవాదులతో న్యాయమూర్తులు సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలంగా కొనసా గుతున్న సివిల్, క్రిమినల్ కేసులలో లోక్ ఆదాల త్ లో రాజీపడే విధంగా కక్షిదారులతో మాట్లాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి, సీనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో ఎంఎల్ఏ తాతయ్య పర్యటన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం పట్టణంలోని 7, 8వ వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులో నివసిస్తున్న స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. స్థానికులు మురుగు నీటి డ్రైనేజ్ వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని, వర్షాకాలంలో నీటి నిల్వలు ఇళ్లలోకి వస్తున్నాయని, రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, గుంతలతో ప్రజలకు రాకపోకలు అసౌకర్యంగా మారాయని, మంచినీటి సరఫరాలో సమస్యలు ఉండడం వల్ల తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీధి విద్యుత్ దీపాలు పలు చోట్ల పని చేయకపోవడంతో రాత్రి సమయంలో భద్రతకు భంగం ఏర్పడుతోందని తెలిపారు. ఈ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ వెంటనే స్పందించి అధికారులకు ఫోన్ చేసి సూచనలు ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ తాతయ్య

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఉక్కు కళా వేదికలో చిల్లకల్లు ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా సీమంతాల వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.

పన్ను చెల్లింపుదారులకు రాయితీ

ప్రజాశక్తి-నందిగామ: 2024-25 ఆర్థిక సంవత్సరమునకు వడ్డీ 50 శాతం రాయితీ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 5 శాతం రాయితీ ఆస్తిపన్ను చెల్లింపుదారులు పొందాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆస్తి పన్నులు, నీటి పన్ను బకాయిలు, వ్యాపార లైసెన్సులు సకాలంలో చెల్లించి నందిగామ పట్టణ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

ఘంటసాలలో హెరిటేజ్ వాక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల వెంకటేశ్వరరావు సుమధుర గాయకులే కాకుండా స్వాతంత్ర్య సమర యోధులని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం ఘంటసాలలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. 1967 ఏప్రిల్ 21వ తేదీ మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఘంటసాల గ్రామంలో మూడు గంటలపాటు గాన కచేరి చేయగా చల్లపల్లి జమిందారు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహుద్దురు వారికి గండ పెండేరం తొడిగి, గజారోహణతో సత్కరించి 58 ఏళ్ళు అయిన సందర్భంగా ప్రముఖ ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాధబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ గ్రామంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి నివాళులు అర్పించి, గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. గ్రామ ప్రముఖులు, యువీఆర్ గొర్రెపాటి స్కూల్, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు చేపట్టిన హెరిటేజ్ వాక్ ను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. అలనాడు ఘంటసాల వెంకటేశ్వరరావు గాన కచేరి చేసిన వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణాన్ని సందర్శించి, ఆనాడు ఘంటసాల వారు గ్రామంలో బస చేసిన వేములపల్లి వీరశేఖర్ ఇంటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, ప్రవాస భారతీయులు వేమూరి రాజేష్, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకష్ణ, యువీఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపాల్ లోయ నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు పాల్గొన్నారు.

హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న బుద్ధప్రసాద్, తదితరులు

ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించాలి

ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యా యుల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు ఆదర్శంగా రూపొందించి విద్యార్థులకు మేలు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు కోరారు. ఉన్నత పాఠశాలల్లోని బేసిక్ ప్రాథమిక పాఠశాలలో, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కేటాయింపు ఆదర్శవంతంగా ఉందని వీటినే అన్ని రకాల ప్రాథమిక పాఠశాలలకు వర్తింపచేయాలని కోరారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఎస్జీటీలతోపాటు స్కూల్ అసిస్టెంట్లను కూడా నియమించి ఉన్నత తరగతి విద్యార్థులకు విద్యాబోధన అందించవలసినదని తెలియ జేశారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పా ధ్యాయులుగా ఎస్జిటిలకు పదోన్నతి కల్పించాలని స్కూల్ అసిస్టెంట్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ప్రధా నోపాధ్యాయులుగా నియమించే ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ పాఠశాల విద్యాశాఖ వారికి వినతిపత్రం పంపినట్లు తెలిపారు.

వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజంలో ఇతరుల మాదిరిగానే విభిన్న ప్రతిభావంతులు గర్వంగా బతకాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో పాఠశాల విద్యా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశామని వాళ్లకు ఏ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించామన్నారు. ఆ మేరకు జిల్లాలో 132 మందికి 212 బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల వాహనాలు, నడక కర్రలు తదితర ప్రత్యేక పరికరాలు 15,63,218 రూపాయల విలువతో కేంద్ర ప్రభుత్వం తరపున అలింకో సంస్థ సహకారంతో అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అధికారి డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, దివ్యాంగుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల నీటితొట్టె ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : గ్రామీణ ప్రాంత పేదల జీవనోపాధి మార్గాలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారంకోడూరు మండలం రామకష్ణాపురం శివారు ఊటగుండంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.38,551లతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. రామకష్ణా పురంలో ఉపాధి నిధులు రూ.2,30,000తో లబ్ధిదారుడు గొరిపర్తి శ్రీనివాసరావు నిర్మించుకున్న మినీ గోకులంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ జీ.సుధా ప్రవీణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : వేసవికాలంలో పశువుల దాహార్తి తీర్చడం మన కర్తవ్యమని పమిడిముక్కల ఎంపిడిఒ వెంకటేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన ఉపాధి హామీ నిధులతో మండలంలోహనుమంతపురం, గురజాడ గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్టెలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇచ్చే నిధులు ఉపయోగించుకోని పశువుల తొట్టెలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే మండలంలో ఉపాధి పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మారెడ్డి, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో ఏర్పాటు చేసిన నీటితోట్టె

ముగిసిన రాష్ట్రస్థాయి కళాపరిషత్ నాటిక పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ : గత మూడు రోజులుగా కష్ణా ఆర్ట్స్ నిర్వహించిన రాష్ట్రస్థాయి కళాపరిషత్ నాటికల పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది నాటికలను ప్రదర్శించారు. 'జనరల్ బోగీలు' నాటికకు ప్రథమ బహుమతి, "ఇది అతని సంతకం" కు ద్వితీయ బహుమతి, "నాన్నా నేనొచ్చేస్తా" తృతీయ బహుమతి సాధించాయి. ప్రత్యేక జ్యూరీ ప్రదర్శనగా "చిగురు మేఘం" నాటిక ఎంపికైంది. ఉత్తమ దర్శకుడుగా ఎన్. రవీంద్రారెడ్డి (ఇది అతని సంతకం), ఉత్తమ రచనగా పి.టి. మాధవ్ (జనరల్ బోగీలు), ఉత్తమ నటుడుగా ఎన్. రవీంద్రారెడ్డి (ఇది అతని సంతకం), ఉత్తమ నటిగా సురభి ప్రభావతి (జనరల్ బోగీలు), ఉత్తమ ప్రతినాయకుడిగా గోపరాజు విజయ్ (జనరల్ బోగీలు), ఉత్తమ హాస్యనటుడిగా టి.వెంకటేశ్వరరావు (నాన్నా నేనొచ్చేస్తా), ఉత్తమ సహాయ నటుడుగా పవన్ (27వ మైలురాయి) ఉత్తమ సహాయ నటిగా కే .సరిత (చిగురు మేఘం), ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కావూరి సత్యనారాయణ (చిగురు మేఘం), ఉత్తమ సంగీతం దర్శకునిగా పి. లీలా మోహన్ (ఇది అతని సంతకం), ఉత్తమ ఆహార్యం పురస్కారానికి దిలీప్ కుమార్ (శిథిల జీవి), ఉత్తమ రంగాలంకరణ పురస్కారానికి వై ప్రసాద్, గిరి, (విడాకులు కావాలి), ఉత్తమ క్యారెక్టర్ నటిగా అమత వర్షిణి (నాన్నా నేనొచ్చేస్తా)లు ఎంపికయ్యారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గుడివాడకు చెందిన సుఖమంచి మల్లిక్, తిరుపతికి చెందిన వి. వేణుగోపాల్‌లు వ్యవహరించారు. విజేతలకు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో సంస్థ అధ్యక్షులు పి.వి.సత్యనారాయణ, సంస్థ సభ్యులు మట్టా రాజా, ఆర్.వి.ఎల్.నరసింహారావు, ఏ.ఎస్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలను అందజేస్తున్న దృశ్యం

ఉపాధి కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి

కంకిపాడులో కూలీలతో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-కంకిపాడు : ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహ రావు డిమాండ్ చేశారు. కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను కలిసిన వై నరసింహారావు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలని, కనీస అవసరాలు అయినా మంచినీరు, మజ్జిగ, ఏదైనా ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక కంకిపాడు మండల ఉపాధ్యక్షులు టీ నరేష్, మండల సహాయ కార్యదర్శి పితా నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఘంటసాల : ఉపాధి హామీ పథకం కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం బందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు మేడంకి వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, మండల నాయకులు బలే రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి, పిట్టలంక, సాలెంపాలెం గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్రావు పర్యటించి ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొప్పనాతి తాతయ్య పాల్గొన్నారు.

ఆర్థిక ఒప్పందాలు అమలు చేయెుద్దని నిరసన

ప్రజాశక్తి-బంటుమిల్లి : అమెరికా వైస్ ప్రెసిడెంట్ జె.డి వాన్స్ భారతదేశ ప్రభుత్వంతో ఆర్థిక ఒప్పందాలు అమలు చేయరాదని కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బంటుమిల్లిలో సోమ వారం నిరసన నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం చేసుకుంటే ఆక్వా రైతులు, ఇతర రైతుల పరిస్థితి అగమ్య గోచరంంగా ఉంటుందన్నారు. దీని ప్రభావం వలన అన్ని పంటలు పండించే రైతులకి అలాగే చికెన్, పౌల్ట్రీ రైతాంగం కూడా తీవ్రనష్టాల ఊబిలోకి వెళతారన్నారు. కావునా ఆ ఒప్పందాన్ని అమలు చేయరాదని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండలం రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ , వెంట్రపాటి శ్యామసుందర్, గౌరిశెట్టి గంగా వరప్రసాద్, కందుల ధర్మారావు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద పరికరాల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : ప్రస్తుత వేసవి సీజన్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉంటూ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ధీరజ్ వినీల్ సూచించారు. సోమవారం స్థానిక అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని అగ్నిమాపక శాఖ పరికరాలు, యంత్రాలను పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అలాగే విపత్కర సందర్భాలు తలెత్తినప్పుడు తీసుకునే తక్షణ చర్యలను ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు, అగ్నిమాపక సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరి వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కొల్లూరి వెంకటేశ్వరరావును అవనిగడ్డ ఎనిమిదో వార్డుకు చెందిన సిబిసిఎన్‌సి స్కూలు పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు నీలా అహరోన్ రాజు ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించి ఆ పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయవరపు నరసింహరాజు కర్ర సుధాకర్, పైడిపాముల రాజశేఖర్, కొల్లూరి రాజశేఖర్, ది కో ల్ల భాస్కరరావు పాల్గొన్నారు

డిఎస్‌సి పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మెగా డీఎస్సీ 2025 రిక్రూట్మెంట్ పరీక్షలకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ కోసం సంబంధిత అభ్యర్థులు తక్షణమే దరఖాస్తులు చేసుకోవాలని బీసీ నేత టిడిపి కార్యదర్శి లకనవు నాగాంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణకు టెట్ అర్హత పొందిన బిసి ఈడబ్ల్యూఎస్, ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9014 130833 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

హాకర్ల జీవనోపాధిని దెబ్బతీయొద్దు

- ప్రశాంత వాతావరణంలో చిరు వ్యాపారాలను కొనసాగించాలి
- కలెక్టర్ లక్ష్మీశకు బీసెంట్ రోడ్డు హాకర్ల వినతి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ బీసెంట్ రోడ్డును ఆసరా చేసుకొని తరతరాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా అన్ని రకాల సదుపాయాలు కల్పించి, ప్రశాంత వాతావరణంలో వారి వృత్తిని అక్కడే కొనసాగించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. తోపుడు బండ్లు, తట్టా, బుట్టలో చిరు వ్యాపారాలందరూ హాకర్స్ అండ్ తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశకు వ్యక్తిగత అర్జీలను పెద్ద ఎత్తున అందజేశారు. ఇటీవల కాలంలో బీసెంట్ రోడ్డులో అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల వత్తిడులతో ఎదురవుతున్న ఇబ్బందులు, కష్ట-నష్టాలను, వారి అనుభవాలను చిరు వ్యాపారులు కలెక్టర్‌కు వివరించారు. బీసెంట్ రోడ్ లో గత 50 సంవత్సరాలకు పైగా తోపుడుబండ్లు,తట్టా,బుట్టలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. గతంలో తమకు కార్పొరేషన్ వారు కొంతమందికి గుర్తింపు కార్డులు ఇచ్చారని, మరికొంతమంది గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు చేసుకొని, డబ్బులు కూడా చెల్లించారని, తాము చేసే వ్యాపారాలు ఎటువంటి ట్రాఫిక్కుకు అంతరాయం, ఇబ్బంది లేదని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో మేము చిరు వ్యాపారాలు చేసుకుంటున్నామన్నారు.గత కొంత కాలం నుండి మా వ్యాపారాలు చేసుకోనీయకుండా కొంతమంది అధికార పార్టీ నాయకులు తమను ఇబ్బందులు పెడుతూ అక్కడ నుండి తొలగించాలని చూస్తున్నారని పలువురు చిరు వ్యాపారులు కలెక్టర్ ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. ఇటువంటి పరిస్థితుల్లో తమకు న్యాయం చేసి, గతంలో వలే బీసెంట్ రోడ్డులో ప్రశాంత వాతావరణంలో చిరు వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కాశీనాద్ మాట్లాడుతూ బీసెంట్ రోడ్డులోని చిరు వ్యాపారులు దశాబ్దాల తరబడి అక్కడే ఉంటూ ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేని విధంగా వివిధ రకాల వస్తువులు అమ్ముకుంటూ జీవిస్తున్నారన్నారు. రెండు, మూడు తరాల నుంచి ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటూ వందల కుటుంబాలు బతుకుతున్నాయని అన్నారు. అయితే ఇటీవల అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతం కాని వారిని పోటీగా బండ్లు పెట్టించి, అటు ట్రాఫిక్‌కు, ఇటు చిరు వ్యాపారస్తులకు ఇబ్బంది కల్గించేరీతిలో వారి చర్యలు ఉంటున్నాయని అన్నారు. దీనిపై చిరు వ్యాపారులు పలు రూపాల్లో నిరసనలు కూడా తెలిపారని అన్నారు. అయినా అధికారపార్టీ నేతల్లో ఎటువంటి మార్పు రావడం లేదని ఇప్పటికయినా జోక్యం చేసుకొని ప్రశాంత వాతావరణంలో వారి వారి వృత్తిని కొనసాగించుకునే విధంగా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాపారాలు కొనసాగించుకోవడానికి బ్యాంక్ లోన్లు ఇప్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ట్రాఫిక్కుకు ఎటువంటి అంతరాయం లేకుండా వ్యాపారాలు చేసుకోవచ్చని అన్నారు. ఒకసారి తాను స్వయంగా పరిశీలించి ఎప్పటి నుంచో వ్యాపారాలు చేసుకునే వారికి తగిన న్యాయం చేస్తానని హాకర్స్‌కు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ సి.ఐ.టి.యు అధ్యక్షులు కె.దుర్గారావు,కోశాధికారి వై.సుబ్బారావు,నగర నాయకులు బాల బొమ్మ లక్ష్మణ,యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు (భూలోకం) సిహెచ్ మురళి, ఎస్కే మస్తాన్, బెవర శ్రీను, మస్తాన్, స్రవంతి, లక్ష్మి, సూరమ్మ పాల్గొన్నారు.

వినతిపత్రాలు అందజేయడానికి తరలివచ్చిన చిరు వ్యాపారులు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న హాకర్లు, నాయకులు

వినతిపత్రం ఇస్తున్న వ్యకాస, సిఐటియు నాయకులు

ఉపాధి కార్మికుల బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల: జాతీయ ఉపాధి హామీ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని కోరుతూ కంచికచర్ల ఎండిఓకు వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గించిందన్నారు. ఇక నుండి కూలీలు రెండు పూటలా పని చేయాలని, సమ్మర్ అలవెన్స్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ రంగంలో పనులు తగ్గాయని, ఉన్న కొద్దిపాటి వ్యవసాయ పనుల్లో కూడా భారీగా యంత్రాలు వచ్చి కూలీల పొట్టగొడుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీలో రెండు పూటలా పనిని రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, టెక్నికల్ అసిస్టెంట్ ధ్రువీకరణ పత్రం రద్దు చేయాలని, వంద రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, టెంట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సోమేశ్వరరావు, మండలం కార్యదర్శి భూషణం పాల్గొన్నారు.

సీతారాముల పట్టాభిషేకం

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో సోమవారం పట్టాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. 16 రోజుల పండుగను పురస్కరించుకొని పురోహితులు దేవయాజన శ్రీధరాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాత్రికులు పాల్గొన్నారు.

మిర్చి క్వింటాకు రూ.20 వేలివ్వాలి

ప్రజాశక్తి-విజయవాడ: మిర్చి క్వింటాకు రూ.20 వేలు మద్దతు ధర ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకి సోమవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన స్కీములో ధర రూ.11,781 కంటే యార్డులలో తక్కువ ధరకు అమ్ముకున్న రైతుల వివరాలను జిల్లా మండల గ్రామాల వారీగా రైతు సేవా కేంద్రాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి యార్డులలో దళారులు ప్రవేశించి రైతులను మోసం చేస్తున్నారని ఆ మోసాలను అరికట్టాలని, రైతు సేవా కేంద్రంలో మిర్చి రైతుల ఈ క్రాఫ్ నమోదు వివరాలను తెలియజేయాలని నష్టపరిహారం అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు, కౌలు రైతులకు ప్రతి క్వింటాకు 5 వేల రూపాయలు బోనస్ ఇవ్వాలని మిర్చి యార్డును ప్రక్షాళన చేసి మిర్చి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం, వ్యకాస నాయకులు

అభివృద్ధిలో గణితం పాత్ర ఎనలేనిది

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

వివిధ రంగాల అభివృద్ధి వెనక గణితం పాత్ర ఎనలేనిదని రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సుందరానంద్ అన్నారు. సోమవారం విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 'గణితం నిజంగా అవసరం' అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అతిథి ఉపన్యాసం ఇచ్చారు. శరవేగంగా విస్తరిస్తున్న సమాజంలో గణిత పరిజ్ఞానం కీలక భూమిక నిర్వహిస్తోందని, ఎన్నో బహుళజాతి సంస్థలను గణితం ప్రభావితం చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మేధో ఉత్సుకత కలిగి ఉంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, గణిత మేధావులుగా ఈ తరం తయారవ్వాలని ఆచార్య సుందరానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి. జంపాల, గణిత విభాగాధిపతి ఐవి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుందరానంద్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని పెనుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరుగు కృష్ణఫర్ కోరారు. 20025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నట్లు చెప్పారు. విశాలమైన తరగతి గదులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధన, విద్యార్థికి ప్రభుత్వం ద్వారా సకల సదుపాయాలతో విద్యను అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే పాఠశాల పరిధిలో ఉన్న గ్రామాల్లో పర్యటించి,విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమైనారు. పాఠశాలలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఎప్పటికప్పుడు పాఠశాల సిబ్బంది పనులు పూర్తి చేస్తున్నారు.

అడ్మిషన్ అందజేస్తున్న కృష్ణఫర్

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

24న డ్యూటీ సర్టిఫికెట్ కోసం ధర్నా

- బదిలీల సందర్భంగా విజయవాడలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలి
- డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేసిన ఫ్యాప్టో నేతలు సుందరయ్య, రాజ

ప్రజాశక్తి-విజయవాడ: గతేడాది జరిగిన సాధారణ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా అధికారుల తీరును నిరశిస్తూ ఈ నెల 24వ తేదీన ఆందోళన చేపడుతున్నట్లు ఫ్యాప్టో ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్, ప్రధాన కార్యదర్శి ఎ సుందరయ్య పేర్కొన్నారు. ఈమేరకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తరుపున జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఒ) ఓ లక్ష్మీనరసింహంకు ఫ్యాప్టో నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ...ఎన్‌టిఆర్ జిల్లాలో గత ఎన్నికల డ్యూటీ చేసిన ఉపాధ్యాయులకు సదరు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వకుండా తీవ్ర కాలయాపన చేస్తున్నారని, దీంతో విసిగి వేసారిన ఉపాధ్యాయులు ఆందోళన బాటపట్టాల్సి వస్తోందని అన్నారు. వేసవి సెలవులలో నిర్వహించే ఉపాధ్యాయుల బదిలీల్లో మెడికల్ క్యాంప్‌ను విజయవాడలో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఈ వేసవి సెలవుల్లో జరిగే ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రాధాన్యత క్రమంలో ఆరోగ్య సమస్యలు ఉన్న వారు, దివ్యాంగులు తదితర వారిని గుర్తించడానికి ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో జనరల్ హాస్పిటల్ లో ప్రభుత్వం వారు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నారు. ఈ ఉత్తర్వుల్లో ఉమ్మడి కష్ణా జిల్లాలో బందర్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసేదానిలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రం అయిన విజయవాడలో కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయ బదిలీల విధానం కౌన్సిలింగ్ సిస్టమ్ ద్వారా 1998 నుండి జరుగుతున్నప్పటి నుండి విజయవాడలో కూడా మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి క్యాంపులు నిర్వహించే వారన్నారు. అయితే నేటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు మరియు దివ్యాంగులు సర్టిఫికెట్ తెచ్చుకోవడానికి చాలా వ్యయ ప్రయాసలకు పడి 24, 25, 26 తేదీల్లో మచిలీపట్నం వెళ్లాల్సి వస్తోందన్నారు.దీనివలన ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులు, వికలాంగులు, తీవ్రమైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి బందర్ తో పాటు విజయవాడలో కూడా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి దష్టికి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్, ప్రభుత్వం వారి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ డాక్టర్ ఇంటి రాజ, డిప్యూటీ సెక్రటరీ జనరల్ సదారతుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.